సంవుటం 11 సంచిక 195 రిజిస్టర్ నెం 10 స్థాపితం 1925

గోలకొండపత్రిక

11-6-58 హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు
బుధ వారం 7 నయాపైసలు

[redacted]

ఆల్విన్ మేనేజిమెంటు, కార్మికుల ఒప్పందం

హైదరాబాద్, జూన్ 10

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ యాజమాన్యము మరియు ఈసంస్థ వర్కర్స్ యూనియన్ మధ్య మూడు సంవత్సరాలకై ఒక ఒప్పందం చేసుకొనబడినది.

ఈఒప్పందంవల్ల శాశ్వత పనివారల నెలసరి కరువుభత్యంలో రు. 6 పెరగగలదు. ఇంకా పనివారలకు ఆర్థిక సంవత్సరంలో వారు పొందుచున్న ప్రాతిపదిక వేతనంలో 24 లో ఒకటవ భాగం బోనస్‌గా లభింపగలదు.

ఎగువ సభకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్టులో స్వల్ప మార్పులు

మహిళలు, ముస్లింలు, వెనకబడిన తరగతులకు విస్తృతప్రాతినిధ్యం

హైదరాబాదు, జూన్ 10

ఆంధ్ర ప్రదేశ్ ఎగువసభకు రాష్ట్ర శాసనసభ నుండి ఎన్నుకోవలసిన స్థానాలకు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదించిన 21 అభ్యర్థులలో నల్గురు స్త్రీలు ముగ్గురు ముస్లింలు ఒక క్రిస్టియన్ ఉన్నారు. ఈ 21 మందిలో 14 మంది ఆంధ్రప్రాంతం నుండి ఏడుగురు తెలంగాణా నుండి సెలక్టు చేయబడినారు.

అసెంబ్లీనుండి ఎన్నుకోబడ వలసిన 31 స్థానాలలో కాంగ్రెసు 21కి పోటి చేస్తున్నది.

కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదం పొందిన తర్వాత ఎ. పి. సి. సి అధ్యక్షులు పిడతల రంగారెడ్డి విడుదల చేసిన అధికారలిస్టు ఈ విధంగా ఉన్నది.

ఆంధ్ర:- కె-పి- నాగిరెడ్డి, మద్దూరి సుబ్బారెడ్డి, ఎస్- ఎమ్- విలియమ్స్, ఆర్- సీతారామయ్య, ఎమ్- వి-ఎస్- సుబ్బరాజు, శ్రీమతి ద్రోణం రాజు లక్ష్మీబాయమ్మ గొట్టిపాటిబ్రహ్మయ్య, డి-ప్రకాశంతరావు, శ్రీమతి వల్లభ నేని సీతామహాలక్ష్మమ్మ, మహ్మదు గౌస్, సి- హెచ్- పరశురామ నాయుడు, శ్రీమతి [illegible], గుడివాడ అప్పలస్వామి, రావు అచ్చారావు.

తెలంగాణా:- పద్మభూషణ మాడపాటి హనుమంతరావు, హాఫీజ అబుయాకూబ్, ప్రభాకరరెడ్డి, భోజరెడ్డి, జగన్నాథరావు, ఇర్మిలియయ్య, శ్రీమతి హైమావతి పాలేగు, పి-సి-సి- అధ్యక్షులు శ్రీరంగారెడ్డి వీరందరినీ జూన్ 12 తేదీలోగా నామినేషన్ల దాఖల్ చేయవలసినదిగా కోరారు.

బొంబాయి కార్మికుల సమ్మె బెదిరింపు

రాష్ట్ర ప్రభుత్వానికీ, మునిసిపల్ అధికారులకూ ఆందోళన కల్గిస్తున్న వైనం

బొంబాయి, జూన్ 10

బొంబాయి మునిసిపల్ కార్మికులు 80,000 మంది జూన్ 14 వ తేదీ ఉదయంనుండి ప్రారంభించ తలపెట్టిన సమ్మె రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ అధికారులకు ఆందోళనను కల్గిస్తున్నది.

సమ్మె ప్రారంభం కావడానికి యిక మూడు రోజులే వ్యవధి ఉన్నది. సమ్మె వచ్చినా నగర పాలనకు యిబ్బంది కలగకుండా చూడడానికై మునిసిపల్ అధికారులు సర్వ సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సమ్మె బెదిరింపును పరిశీలించడానికి బొంబాయి మేయర్ శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్ రేపు కార్పొరేషన్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ సమ్మెకు పిలుపుయిచ్చిన మునిసిపల్ మజ్దూర్ సంఘం ఒక ప్రకటనలో అధికారులు కరువుభత్యం రు. 5 పెంచివలసానికి అంగీకరించకూడదని పేర్కొన్నది.

సంఘ ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ ఒక ప్రకటనలో ప్లానింగ్ కమిటి పక్షం కార్మికుల అభ్యర్థనల్ని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించడానికి నిరాకరించ తెలిపారు. మునిసిపాలిటీతో రాయబారాలు జరపడానికి తాము సిద్ధమేనని ఆయనన్నారు. ఈలోగా సమ్మెకు ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఆహార ధాన్యాలపై ఆక్ట్రాయిపన్ను విధింపు

రైతులకు లేక వినిమయదారులకు లాభకారిగా లేదని రైతుకాంగ్రెసు కార్యవర్గ విమర్శ

హైదరాబాద్, జూన్ 10

జంట నగరాల మార్కెట్లకు తెచ్చే ఆహార ధాన్యాలు చెరకుపై ఆక్ట్రాయి పన్నును వసూలుచేయడం రైతుల పట్ల పక్షపాతం సవతితల్లి ప్రేమను కనబరచడాన్నే చాటుతున్నదని వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన ఇక్కడ సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ రైతు కాంగ్రెస్ కమిటి కార్యవర్గం ఒక తీర్మానంద్వారా ప్రభుత్వానికి నివేదిస్తున్నది. ఈ పన్నువల్ల ఉత్పత్తిదారుగాని వినిమయదారుగాని లాభం పొందడంలేదని రైతులపై మునిసిపల్ కార్పొరేషన్లు భారాన్ని పెంచి తమ ఆదాయాన్ని పెంచుకోవడ పోతున్నదని ఈ తీర్మానంలో వివరింపబడినది.

ప్లానింగ్ కమిషన్ పథకాలానికి తగినంత డబ్బు మంజూరు చేయకపోవడం వల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం మందకొడిగా జరుగుతున్నందుకు ఈ కార్యవర్గం తనఆందోళనను వ్యక్తం చేసినది.

ఆంధ్రలోవలెనే తెలంగాణాలో గూడా పన్నులనాలుగు వాయిదాలపై వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినది.

కేంద్ర భూ రవాణా ఆమోదించిన ఫారంలో ప్రకారం ఎల్లాం గుంటూరు ఫ్యాక్టరీమేనేజిమెంట్ అధికారులను చెరకు కండించే రైతులకు పంపకపోవడంపై విమర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయమై జోక్యంకలిగించుకోవాలని కోరినది.

ఇంకా ఈ కార్యవర్గం మరికొన్ని సిఫారసుల చేసినది.

రేకుల షెడ్డుకూలి నల్గురి మృతి

అనంతపురంలో దుర్ఘటన

అనంతపురం, జూన్ 10

అనంతపురం పాత పూళ్లూరుగల ఒక మున్సిపల్ జింక్ రేకుల షెడ్డు ఆదివారంనాటి సాయింత్రం పెద్దగాలి వానకు కూలి పోగా దాని క్రిందపడి ఒక స్త్రీతోసహా నల్గురు చనిపోయారు.

గాలివానమందు రక్షణకై కూలి మంది ఈ రేకులషెడ్డు క్రింద చేరారు. ఆ షెడ్డు మట్టిస్తంభాలమీద వేయబడింది కావడంతో గాలివానకు నిలవజాలక కూలి పోయింది. చుట్టుప్రక్కలకు పారిపోయి ప్రాణాలు దక్కించుకొన్నవారు పోగా షెడ్డు మధ్యలో ఉన్నవారు దురదృష్టవంతులయ్యారు. లక్ష్మమ్మ (18), ముత్యాలక్క (6) అనుపూరల శవాలు బయటకు తీయబడ్డాయి మరో 9 మంది గాయాలు బయటపడ్డారు. అనుపురిలో తగిలి (12) మంది కాపాడున్నారు.

విమాన ప్రయాణ రేట్లు హెచ్చింపు

జూన్ 15వ తేదీ నుండి

కొత్తఢిల్లీ, జూన్ 10

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ ప్రయాణపురేట్లు జూన్ 15 తేదీనుండిమార్చబడుతున్నాయని యీ వేళ యిక్కడ ప్రకటింపబడింది. ఏర్ ట్రాన్స్‌పోర్టు సర్వీసు సిఫారసుల ప్రకారం యీ మార్పులు అమల్లో తేబడుతున్నాయి.

1956-57లో ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్‌వారి సర్వీసులద్వారా వచ్చిన ఆదాయం మునుపటికన్న 3 శాతం హెచ్చుగాఉంది, అంటే సుమారుగా 80 లక్షలు ఆదాయం అన్నమాట. కాగా

గ్రామాలఅభివృద్ధికిసక్రమగ్రామ నాయకత్వం

అవశ్యతనుగూర్చి కొడకండ్ల యన్.ఇ.యస్. బ్లాకుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీవి.బి.రాజు వివరణ

హైదరాబాద్, జూన్ 10

సుమారు ఆరువందల గ్రామాలుగల మన దేశ సౌభాగ్యం గ్రామాలు అభివృద్ధి చెందడం పైననే ఆధారపడియున్నది. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సక్రమమైన గ్రామ నాయకత్వం అవసరమే ఎంతైనా అవసరం. కనుక గ్రామ నాయకత్వాన్ని పెంపొందించుటకై సాయశక్తులా కృషి చేయాలి. అంటూ ప్లానింగు మంత్రి శ్రీ వి. బి. రాజు ఇటీవల వరంగల్లు జిల్లా జనగాం తాలూకాలోని కొడకండ్ల యన్. ఇ. యస్. బ్లాకు ప్రారంభోత్సవ సందర్భంలో ఉద్ఘాటించారు. వరంగల్లు కలెక్టరు శ్రీ [illegible] ఇ. వి. యస్. గారు, తరువాత అధికార బృందం మంత్రిగారికి జనగామవద్ద స్వాగతమిచ్చారు.

కొడకండ్ల గ్రామ పరిహద్దున అనేకమంది ప్రజలు మంత్రిగారికి అఖండ స్వాగతమిచ్చి పూలమాలలు [illegible] ఎద్దుల బండిలో ఊరేగింపుతో [illegible] గ్రామానికి తీసుకొనిపోయారు. [illegible] ఆధారపడడం [illegible] కాదని సూచించారు. వ్యక్తి యొక్కరు కాదు దేశ సౌభాగ్యానికి రాబోయే తరాలవారికి ఏపాటి కృషిచేస్తున్నామో కాస్త ఆత్మ విమర్శ చేసుకోవాలని మంత్రిగారు ఉద్బోధించారు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రజలు త్యాగబుద్ధితో దేశసేవకు పూనుకోవాలని చెప్పారు. శ్రీ యన్. యతిరాజారావుగారు మాట్లాడుతూ తమ ప్రాంతానికి జిల్లాను సాధించుటకై ప్రజలు ఎంతఉత్సాహంతో పనిచేశారో ఇప్పుడు జిల్లా వచ్చింది కనుక అంతకంటె ఎక్కువ ఉత్సాహంతో వారు కృషి చేయాలని అన్నారు. ఆ తరువాత ప్లానింగు మంత్రి శ్రీ వి. బి. రాజుగారు కొడకండ్ల యన్. ఇ. యస్. బ్లాకు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ బ్లాకులో 75 వేల మంది జనాభాగల 46 గ్రామాలున్నాయి. వీటిలో 9 ఆదర్శ గ్రామాలు, ఒక మిడిల్ స్కూలు మూడు ప్రైమరీ, మిడిల్ స్కూళ్లు ఉన్నాయి. ఈబ్లాకు అభివృద్ధికే 5 సంవత్సరాలలో రూ. 12 లక్షలు వెచ్చించబడుతాయి.

ఈ బ్లాకు ప్రారంభోత్సవ సందర్భములో వివిధ ప్రభుత్వ శాఖలు జాతినిర్మాణ కార్యక్రమాలను తెలుపే ప్రదర్శనశాలలను ఏర్పాటు చేశారు. నాంపల్లి, మాదూరులోని వినిమయ సహకార సంఘంవారు కూడా ఒక ప్రదర్శనశాల ఏర్పాటుచేశారు. కార్యక్రమానంతరం శ్రీ మదుసూధన రెడ్డి గారు అందరికీ కృతజ్ఞత తెలిపారు.

ఇక్కడ కార్యక్రమము ముగిసినతరువాత మంత్రిగారు తదితరులధికారులు రామచంద్రానికి వెళ్ళారు. అక్కడ వారికి శ్రీ రామచంద్ర రావుగారు అతిథి సత్కారాలు చేసి డిన్నర్ ఏర్పాటు చేశారు. అదేరోజు సాయంత్రం మంత్రిగారు హైదరాబాద్ వారు వచ్చారు.

ప్రజలలో పలుకుబడి హెచ్చింపుకు యత్నం

కమ్యూనిస్టులచే దేశవ్యాపిత ఉద్యమం ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 10

[illegible] పార్టీ [illegible] ప్రజలలో తమ పలుకుబడిని పెంపొందింపజేసుకోవాలని పార్టీ కార్యకర్తలు కోరబడినారు.

లోచర్ల బస్సు ప్రమాదం

డ్రైవర్‌కు రెండునెలల సాధారణ జైలు శిక్ష విధింపు

అనంతపురం, జూన్ 10

గత ఫిబ్రవరి 24 వ తేదీన లోచర్ల సమీపంలో బావిలో బస్సుపడి 39 మంది ప్రయాణీకులు మరణించిన సంఘటనపై విచారించినట్టి జుడీషియల్ ఫస్టు క్లాస్ మెజిస్ట్రేటు హకీమ్‌సాహెబ్ డ్రైవర్ పెన్నప్పకు రెండునెలల సాధారణ జైలును విధించాడు.

ఈబస్సు కండక్టర్ ఫకీర్‌ద్దీన్‌కు యజమాని సీతారామయ్యకు రెచి 50 జరిమానా విధించబడినది.

డిగాలీ ప్రసంగాలు అల్జీరియా సమరాన్ని అధికం చేయవచ్చు

ట్యునీషియా అధ్యక్షుని వివరణ

ట్యూనిస్, జూన్ 10

అల్జీరియాలో ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగాలీ చేసిన ప్రసంగాలు అల్జీరియాలో సమరం విస్తృతం కావడానికి దోహదం చేయవచ్చునని ట్యునీషియా ప్రెసిడెంట్ హబీబ్ బోర్గుబా ఒక ఇంటర్వ్యూలో అన్నారు. డిగాలీ సేరొన్కానే సంపూర్ణ లీనీకరణ ప్రతిపాదన అల్జీరియాకు శాంతిని చేకూర్చలేదనీ, అల్జీరియా ప్రజల సమరాన్ని నిలిపివేయలేదనీ ఆయనన్నారు.

డిగాలీ సూచించిన సమానతం ఆచరణ సాధ్యంకాదని తనకు అనిపిస్తున్నదని ఆయనన్నారు. అల్జీరియన్లు తమను ఫ్రెంచి వారిగా పరిగణించి వారికున్న హక్కులు యివ్వాలని కోరడంలేదనీ, తమకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నారనీ ఆయనన్నారు. అల్జీరియా స్వాతంత్ర్యం ఫలితంగా ఉత్తరఆఫ్రికాఏకీకరణ జరగగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఈ విధమైన ఐక్య ఫెడరేషన్ ఏర్పడడానికి ముందు ఆ దేశాలకు పరిపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలన్నారు.

పదిరెట్లు వేగంతో పనిచేసే టెలిప్రింటర్

నిముషానికి 750 మాటలు ప్రింట్‌చేయ గలదట

పోర్టుమన్‌మల్ (న్యూజెర్సీ) జూన్ 10

"ప్రపంచంలో కెల్ల అత్యధిక వేగంగా సమాచారాలను ప్రింట్ చేసే టెలిప్రింటర్ యంత్రం ఇటీవల అమెరికా సైనికశాఖ వెల్లడి చేసింది. అమెరికాలో ప్రముఖ టైప్‌రైటర్ నిర్మాణ సంస్థలలో ఒకటైన స్మిత్ కరోనా టాబులు క్లిప్ స్మిమిట్ లేబొరేటరీస్‌లో, అమెరికన్ ఆర్మీ సిగ్నల్ రిసెర్చి అండ్ డెవలప్‌మెంటు లేబొరేటరీ వారికోసం దీన్ని నిర్మించారు. ఆ యంత్రం నిమిషానికి 750 మాటలచొప్పున సమాచారాన్ని ప్రింట్ చేస్తుంది. అంటే సాధారణంగా టైపిస్టు టైపుచేసే దానికంటే పది, పదిహేను రెట్లూ, సాధారణ సంభాషణ వేగంకంటే యిదు రెట్లూ, సాధారణ టెలిటైపు యంత్రాలకంటే పదిరెట్లకు మించిన వేగంతో ఆయంత్రం పనిచేస్తుంది.

పెట్టుబడి అవసరంలేని లాభసాటి వృత్తి!

అహ్మదాబాద్, జూన్ 10

అన్ని వృత్తులకన్నా భిక్షాటనే ఎక్కువ లాభకారిగా ఉండటంవల్ల 15 పంట్ల బాలుడు ఈవృత్తిని స్వీకరించాడు.

సౌరాష్ట్రలో గుజరాత్‌లో ఉద్యోగంకొరకు ఎన్నో జాగరల పడ్డాడు కాని లాభంలేకపోయినది. కొనకు భిక్షాటనే తరుణోపాయంగా కనుగొన్నాడు. ఇది పెట్టుబడి అవసరం లేని లాభసాటి వృత్తి అని ఈ తను వ్యాఖ్యానించాడు.

ఈతను బెగ్గర్స్ చట్టంక్రింద అరెస్టుచేయబడి భిక్షుక గృహానికి మార్చబడినాడు

రష్యాకు యువజన ప్రతినిధివర్గం

శ్రీరామకృష్ణ బజాజ్ నాయకత్వంలో ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 10

శ్రీరామకృష్ణ బజాజ్ నాయకత్వములో 7 గురు సభ్యులుగల యువజన ప్రతినిధివర్గం నేడు కాబుల్ మీదుగా సోవియట్ సమ్యాను బయలుదేరి వెళ్ళింది.

సోవియటు యువజన ప్రతినిధి వర్గాల ఆహ్వానంపై భారతజాతీయ కాంగ్రెసు యువజన విభాగం ఈప్రతినిధివర్గాన్ని పంపిస్తున్నది.

ఈప్రతినిధివర్గం, రష్యాలోని వివిధ భాగాలలో నెలరోజులపాటు పర్యటిస్తుంది. ఆతరువాత లండన్లో జరిగే యువజన మహాసభలో సోవియట్ యువజన సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

"భిన్నవాదుల ప్రవర్తనఆశ్చర్యాన్ని కల్గించినది"

ఇప్పటికీ వారి సహకారాన్ని రాబట్ట కృషి చేయగలమని ఎ. పి. సి. సి. అధ్యక్షులు

హైదరాబాద్, జూన్ 10

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మరియు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గసభ్యత్వంనుండి భిన్నవాదులు రాజీనామా ఇవ్వడంపై వ్యాఖ్యానించగోరగా ఎ పి సి. సి. అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఈ రాజీనామాల పట్ల తమ విచారాన్ని వెల్లడించారు.

అపోసిషనేతరు న్యూస్ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంత వరకు వారు చేసిన తప్పిదాలలో ఈ రాజీనామా లివ్వడం మరొకటి అని అన్నారు. వారినుండి తాము పూర్తి సహకారాన్ని ఆశించి ఉంటిమని ఈ రాజీనామాలవల్ల వారి సహకారం లభించగోదని తాము భావించడం లేదని అభిప్రాయ పడినారు. వీరి సహాయ సహకారాల సాధించుటకు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర కాంగ్రెసు వారులకు వలెనే వీరిపట్ల కృషిచేయగలమని ఈ ప్రయత్నంలో విజయాన్ని సాధించగలమని అన్నారు పి. సి. సి. అధ్యక్షులు.

కాంగ్రెసు హైకమాండు ఇచ్చు సలహాలను ప్రదేశ్ కాంగ్రెసు అధికారవర్గం ఆమోదించడం లేదని చేసిన ఆరోపణ చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ఇది పూర్తిగా అసత్యమని అన్నారు వీరు. పత్రికలలో వీరి రాజీనామా వార్తలను చూడటంతప్ప తమకు రాజీనామా ప్రతులు అందలేదని తెలిపారు.

ఎగువసభకు కాంగ్రెసు అభ్యర్థుల [illegible] కమాండు స్వల్ప మార్పులే చేసినదని ఈ మార్పులు స్త్రీలు, ముస్లింలు, వెనుకబడిన తరగతులకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇచ్చుటకై జరిగినవని అన్నారు.

20 వేల మందికి అంబర్ చరఖా శిక్షణ

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో

హైదరాబాద్, జూన్ 10

ఆంధ్రప్రదేశ్‌లోఅంబర్ స్పిన్నింగ్‌లో 20 వేల మందికి శిక్షణ యివ్వబడుతుంది. 1958-59 లో ఆంధ్ర జిల్లాలలో 10,000అంబర్ చరఖాలనుపంపిణీచేయడానికికూడ సంకల్పించబడింది 25 నుండి 30 చరఖాలను ఉత్పత్తి చేయగల మరో 30 సరంజామా కార్యాలయాలు ఈ సంవత్సరం ప్రారంభమౌతాయనిఒకఅధికారప్రతినిధి తెలియజేశారు. అట్టిలఘు కార్యాలయాలు 20 వరకూ 1957-58 సంవత్సరంలో తెరవబడినవి.

పెద్ద సరంజామా కార్యాలయం ఒకటి నెలకు 100 అంబర్ చరఖాలను ఉత్పత్తి చేయగలదు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని కార్యాలయం త్వరలో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

చేనేతవస్త్రంపై స్పెషల్ రిబేటు

కొత్తఢిల్లీ, జూన్ 10

చేనేత వస్త్రం అమ్మకంపై రూపాయకు 6 నయాపైసల చొప్పున ఇవ్వబడే ప్రత్యేక రిబేటు 1957 ఆగస్టు వరకు కొనసాగించుటకు భారత ప్రభుత్వం నిర్ణయించినది.

అణుశాస్త్రంలో విదేశీయులకు శిక్షణ

టెమెంట్, (ఇల్లినాయిస్) జూన్ 10

వచ్చే మంగళవారం యిక్కడ ప్రారంభం కానున్న జాతీయ లేబొరేటరీ అణుశాస్త్రం, ఇంజనీరింగు అంతర్జాతీయ పాఠశాలకు 25 విదేశాల నుండి 61 మంది హాజరవుతున్నారు. అందు భారతీయులు ముగ్గురున్నారు.

వారి పేర్లు ఏమ లేందు సర్కార్ కాచేరిపట్టణం సుబ్రహ్మణ్యం వెంకటేశ్వర్లు

ప్రపంచంలోని ఉద్రిక్తత తగ్గించడంలో

పశ్చిమ దేశాలు ప్రమేయం సాధించగలవని మాక్

బాల్టిమోర్, జూన్ 10

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నేడిక్కడ జాన్ హాప్‌కిన్ విద్యాలయంలో ప్రసంగిస్తూ చంలోని ఉద్రిక్తతను తగ్గించి పశ్చిమ దేశాలు [illegible] ఫలించగలదనే ఆశాభావం చేశారు.

ప్రస్తుతం అ[illegible] నున్న బ్రిటిష్ విద్యాలయం [illegible]

యునుప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం ఓటమి

రంగూన్, జూన్ 10

రంగూన్ పార్లమెంటులో ప్రధాని యును ప్రభుత్వంపై ప్రతిపక్షంతెచ్చిన అవిశ్వాసతీర్మానము అనుకూలంగా 114, ప్రతికూలంగా 127 ఓట్లు వచ్చి వీగిపోయింది.

ఈ అవిశ్వాస తీర్మానం మీద నిన్న నిరాఘాటంగా 7 గంటలపాటు చర్చ జరిగింది. ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినవారు బర్మాఉపప్రధాని యుబాస్వే, యుక్యానిన్‌లు. వీరు తీర్మానాన్నిబలపరుస్తూ చాలతీవ్రంగా ప్రసంగించారు. చర్చలు చాల ఉద్రిక్త ధోరణిలో ఘాటుగాసాగాయి కాని ఎక్కడా పార్లమెంటుకి మర్యాదను తోల్పోలేదు.

మొట్టమొదటిసారిగా బర్మా రేడియో ఈచర్చను బ్రాడ్‌కాస్టుచేసింది.

ప్రధాని యును ప్రభుత్వానికిఅనుకూలంగా ఓటుచేసినవారిలో కమ్యూనిస్టు [illegible] పార్టీ యునైటెడ్ ఫ్రంటు [illegible] 14 మంది మైనారిటీ ప్రతినిధులు 21, పాసిస్టు వ్యతిరేక స్వేచ్ఛాసమితి సభ్యులు 12 గురు ఈసంస్థల అనుబంధసంస్థలవారు పార్లమెంటులోని స్వతంత్రులు ఉన్నారు.

బర్మా పార్లమెంటు స్పీకర్ ఓటు చేయలేదు.

యునును ప్రతిపక్షంవారు కమ్యూనిస్టులతో చేతులుకలుపుతున్నవ్యక్తిగా చిత్రించి విమర్శించారు. ఇది బర్మా తటస్థ విధానానికి పెద్ద దెబ్బఅని యీ చర్చసందర్భంగా ప్రతిపక్షాలవారు వాదించారు. ప్రధాని యును జవాబిస్తూ ప్రభుత్వ తటస్థ విధానానికేమీ లోటులేదనీ తాను అధికారములో ఉన్నంతకాలం ఒక్క కమ్యూనిస్టుకు కూడా కీలకపదవి ఇవ్వబడదనీ ప్రకటించారు.

ఫలితాలు వెల్లడింపబడినంతనే ప్రతిపక్షాలవారు వెళ్ళి ప్రధాని యునును అభినందించారు. పోలీసు ఎస్కార్టుతో ప్రధాని యును పార్లమెంటు భవనం నుండిబయటకువెళ్ళాడు దారి కిరు ప్రక్కలా పలువురు ప్రజలు నిశ్శబ్దంగానిలబడి పార్లమెంటు ఓటింగు ఫలితాలపట్ల తమ హర్షం వెల్లడిస్తూ వర్షాన్ని కూడ లెక్కచేయక యునును స్వాగతమిచ్చారు.

యమ్మెల్యేల జీతాల పెంపు

ఆరోగ్యశాఖలో ఆందోళన

[illegible]

[illegible]

[illegible]

మాక్మిలన్-ఐక్ చర్చలు

వాషింగ్టన్, జూన్ 10

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నిన్న ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో వైట్‌హౌస్‌లో రెండున్నర గంటలపాటు చర్చించాడు.

అన్ని విషయాల్లోనూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అనుకూల ధోరణిలోనే తనతో మాట్లాడాడని మాక్మిలన్ విలేఖరులకు చెప్పాడు ఈ చర్చలన్నీ సంపూర్ణంగా అధికారస్థాయిలో జరుగలేదు కాబట్టి ఏమీనిర్ణయాలు గైకొనబడలేదని ఆయన అన్నాడు.

మాక్మిలన్ - ఐసెన్‌హోవర్ చర్చల్లో అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ కూడా పాల్గొన్నాడు. మాక్మిలన్‌తోపాటు విదేశాంగ కార్యాలయంలోని స్టేట్ అండర్ సెక్రటరీ సర్ పాట్రిక్ డీన్ కూడా చర్చలకు హాజరయ్యాడు.

ఈ చర్చల సందర్భంగా అమెరికా జాయింట్స్ స్టాఫ్ చీఫ్స్ అధ్యక్షుడు జనరల్ నాథన్ ట్వైనింగ్, అంతర్జాతీయ రక్షణ వ్యవహారాల అసిస్టెంట్ డిఫెన్స్ సెక్రటరీ మాన్స్‌ఫీల్డు ఎస్. రాగ్‌లు కూడా పిలిపించబడ్డారు పశ్చిమ ఐరోపా పరిస్థితి, నాటో సమస్యల్ని మాక్మిలన్- ఐక్‌లు చర్చించారని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఉష్ణశక్తిని నిరోధించే కృత్రిమపు రబ్బరు

మాస్కో, జూన్ 10

లెనిన్‌గ్రాడ్‌లోని జాతీయ కృత్రిమపు రబ్బరు పరిశోధనా సంస్థవారు అతిచౌక మూలపదార్థముయిన 'ఆయిల్ గ్యాస్'నుండి కొత్తరకపు కృత్రిమ రబ్బరును తయారు చేయడానికి పెట్టారు. ఈ కొత్తరబ్బరు ఉష్ణశక్తిని నిరోధించగల శక్తిని కలిగిఉంటుంది. 250-300 డిగ్రీల ఉష్ణశక్తిని తట్టుకొనగలుగుతుంది. ఇంతవరకు తయారవుతూ ఉండిన రబ్బరు 180 డిగ్రీలకంటే యెక్కువవేడిని తట్టుకొనలేదు.

కొన్ని రసాయనిక వస్తువులలో కరిగిపోకుండా ఉండగల రబ్బరును తయారుచేయడానికి గూడా కృషి జరుగుతున్నది.

లారీకిందపడి బాలుని మరణం

సికింద్రాబాదు. జూన్ 9

[illegible]రంవాడు అమంతా టాకీస్ [illegible]డు లారీ క్రిందపడి [illegible]

విళంబి సం॥ జ్యేష్ఠ బ॥ దశమి
పూర్తి. ఉషా ఉ. 9-8
రా. వ. 10-55 మొ. 12-28 వరకు.
(శాలివాహన శకము: 21-8-1880)
1958 జూన్ 11 బుధవారము

మట్టి-బొమ్మ

మట్టితో శంకరుని బొమ్మను జేస్తే, దాని లోని మట్టికి మహత్వము లేదు. మట్టి మట్టిలోనే కలిసిపోతుంది. పూజ మాత్రం శివునికి చెందుతుంది గ్రామదానం ఆ బొమ్మవంటిది. దీనిని మిత్తంగా మన సేవ ఈశ్వరార్పితం కావలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూన్ 11

బుధవారము

మేయర్ల మహాసభ

అఖిలభారత మేయర్ల మహాసభ హైదరాబాదు నగరములో జరిగినది. ఈ మహాసభలో దేశమందలి ప్రముఖ పట్టణాల మేయర్లు పాల్గొని పురపాలక సమస్యలనుగూర్చి చర్చించి కొన్ని తీర్మానాలు [illegible] ఇటువంటి మహాసభలు ప్రతి సంవత్సరము జరుగుట [illegible] అవసరము. ఇందులకు మన [illegible] ములో నగరాల అభివృద్ధికి మంచి రోహదము కలుగగలదు. ప్రస్తుతము పెద్ద పెద్ద నగరములలోనే మురికి పేటలు మనకు కనుపించుచున్నవి. ముఖ్య వీధులను వదలిపెట్టినచో సందు గొందులు ఉండవలసినంత పరిశుభ్రముగా నుండుటలేదు. సాంక్రామిక వ్యాధులవ్యాప్తి ప్రమాదము కనుపించుచున్నది. నగరాలలో గృహసమస్య చాల తీవ్రముగా నున్నది. కొన్ని సంవత్సరాల నుండి దేశములోని నగరాల జనాభా అనేక కారణాలవలన బాగుగా పెరిగినది. ఇందువలన సంబంధించిన మన్నవి. మధ్య గృహ గాధ్యత కలదు. యీ [illegible]లు [illegible]

మ్యునిసిపల్ పరిపాలన యొక్కువ సమర్థవంతముగా జరుగనిన ఆవశ్యకత ఈ ఆవశ్యకత యీ రోజరిగిన తీర్మానాల నించబడుట ముదాత మ్యునిసిపల్ సమర్థతను మేయర్లకు [illegible]చుట [illegible]

యుండెను. ఈ ఉద్ఘాటన చాల సమంజసమైనదిగా కనుపించుచున్నది. మన పట్టణాలలో యీ మూడింటిని అనగా వస్తుప్రదర్శనశాల, ఉత్తమ గ్రంథాలయము, మంచి నాటకశాలలను యేర్పాటుచేయుటకొరకు మన కార్పొరేషన్‌లు తగినశ్రద్ధ వహించవలసి యుండును. ఈ మేయర్లసమావేశములో ప్రసంగించుచు స్థానిక స్వపరిపాలనా శాఖమంత్రిగారైన శ్రీ దామోదరం సంజీవయ్యగారు సాంస్కృతిక కార్యక్రమాలపట్ల మన మ్యునిసిపల్ కార్పొరేషన్‌లు తగిన శ్రద్ధవహించి, వీలైనన్ని పబ్లిక్ థియేటర్‌లను ప్రారంభించవలెననియు, క్రీడాసౌకర్యాలను కలిగించవలెననియు, తగిన చోటులలో మంచి పార్కుల నిర్మాణముగావించవలెననియు సూచించినట్లు అభివృద్ధి గావించుటకు [illegible] రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఇతోధిక ఆర్థిక సహకారమునుగూర్చి యీ మహాసభలో తీర్మానాలు గావించబడినవి. ఈ తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన సానుభూతితో ఆలోచించగలవని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్ స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు తమ ప్రసంగములో ఆక్ట్రాయిపన్నువంటి పరోక్షపు పన్నుల విధానపు బలపరచుచు, మ్యునిసిపల్ కార్పొరేషన్ తన ఆదాయము పెరుగుదలనుగూర్చి తగినచర్యలు తీసికొనినచో ప్రభుత్వము అవసరమైన సహాయము చేయగలదని తెలిపినారు. హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ యీ విషయమై ఆలోచించి, తగు విధానమును నిర్ణయించుకొని, అమలుచేయుట మిక్కిలి అవసరము.

మ్యునిసిపల్ కార్పొరేషన్‌ల ఆర్థిక వ్యవస్థను గూర్చి యీ సమావేశములో చర్చలు జరిగి తీర్మానాలు చేయబడినవి. మ్యునిసిపల్ కార్పొరేషన్‌ల [illegible] యాలను అభివృద్ధి గావించుటకు [illegible] కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఇతోధిక ఆర్థిక సహకారమునుగూర్చి యీ మహాసభలో తీర్మానాలు గావించబడినవి. ఈ తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన సానుభూతితో ఆలోచించగలవని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్ స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు తమ ప్రసంగములో ఆక్ట్రాయిపన్నువంటి పరోక్షపు పన్నుల విధానపు బలపరచుచు, మ్యునిసిపల్ కార్పొరేషన్ తన ఆదాయము పెరుగుదలనుగూర్చి తగినచర్యలు తీసికొనినచో ప్రభుత్వము అవసరమైన సహాయము చేయగలదని తెలిపినారు. హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ యీ విషయమై ఆలోచించి, తగు విధానమును నిర్ణయించుకొని, అమలుచేయుట మిక్కిలి అవసరము.

మ్యునిసిపల్ పరిపాలన యొక్కువ సమర్థవంతముగా జరుగనిన ఆవశ్యకత ఈ ఆవశ్యకత యీ రోజరిగిన తీర్మానాల నించబడుట ముదాత మ్యునిసిపల్ సమర్థతను మేయర్లకు [illegible]చుట [illegible]

విద్యా భూసంస్కరణల రంగాల్లో కాశ్మీర్ అనన్య కృషి

ప్రధాని బక్షీ గులాం మహ్మద్ వివరణ

శ్రీనగర్, జూన్ 10

ఏ మాత్రం నష్ట పరిహారం లేకుండానే కాశ్మీర్‌లో గైర్ హాజరీ భూ స్వామ్యం రద్దుపరచబడింది. కాశ్మీర్ అంతటా కిండర్ గార్టెన్ స్థాయినుండి పోస్టు గ్రాడ్యుయేటు స్థాయివరకు ఉచిత విద్య గరపబడుతుంది. ఈ రెండుప్రధాన నిర్ణయాలూ తీసుకొని అమలు జరుపుతున్నందుకు కాశ్మీర్ ఎంతో గర్విస్తున్నదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ అన్నాడు.

తన ప్రభుత్వం 247 లక్షల ఎకరాల భూమిని ఏ విధమైన లావాదేవీలు లేకుండా 2 లక్షల మంది రైతులకు పంచిపెట్టిందని బక్షీ అన్నాడు. సాగుబడి నిమిత్తం ప్రభుత్వ భూములు దాదాపు 7 వేల ఎకరాలను కూడా రైతులకు పంచారట.

రాష్ట్రంలోని వివిధ భాగాల్లో కాశ్మీర్ ప్రభుత్వం పది ఋణ కన్సీలిడేషన్ బోర్డులను ఏర్పాటుచేసింది. ఋణగ్రస్తులు 51.4 శాతం వరకు తగ్గించడం జరిగింది. 14.88 లక్షల విలువగల తనఖా ఋణాలు లిక్విడేట్ చేయబడ్డాయి.

22.75 ఎకరాలను గరిష్ఠ భూపరిమితిగా సీలింగ్ విధించబడినందున 6989 మంది భూస్వాములనుండి 8 లక్షల ఎకరాలభూమి ప్రభుత్వానికి స్వాధీనమైందని బక్షీ గులాంమహ్మద్ తెలిపాడు.

విద్య ఉచితంగా అందజేస్తున్న రాష్ట్రం భారతదేశం మొత్తంలో కాశ్మీర్ ఒక్కటేనని బక్షీ పేర్కొంటాడు. ఈ ఉచితవిద్యా పథకం పేకబ్బుల్లా అరెస్టు తర్వాత నేతయారు చేయబడి త్వరితంగా విస్తరించబడిందని బక్షీ అన్నాడు.

ప్రయిమరీ పాఠశాలల్లో బాలుర సంఖ్య 1953-54 లో 1084 నుండి 56-57లో 16718 పెరిగింది. బాలికల సంఖ్య 4619 నుండి 18700కు పెరిగిందని బక్షీ తెలిపాడు.

అలాగే మాధ్యమిక పాఠశాలలు, హైస్కూలులలో బాలుర సంఖ్యలు వరుసగా 154,68 నుండి 225,80 లక్షలకు పెరిగాయి. బాలికల సంఖ్యలు వరుసగా [illegible] హైస్కూలు స్థాయిలో [illegible] రంగంమీద ఖర్చుల్లు 1953-54లో [illegible] లక్షలుండేవి 1956-57లో 79.26 లక్షలయింది. అంటే రెట్టింపు అన్నమాట అని బక్షీ వివరించాడు.

ఇదేకాల వ్యవధిలో డిగ్రీకాలేజీల్లో విద్యార్థుల సంఖ్య 2867 నుండి 4616కు పెరిగింది. కాలేజీలసంఖ్య7నుండి 12కు పెరిగింది. డిగ్రీ కాలేజీల్లో సైన్స్‌విద్య అభ్యసించేవారి సంఖ్య రెట్టింపయింది.

---

16 అడుగుల తైవారం గల క్యాబేజీ!

8.8 అడుగుల పొడవు ముల్లంగి!!

మాస్కో, జూన్ 10

పదహారడుగుల తైవారం గల క్యాబేజీని, 8.8 అడుగుల పొడవుగల ముల్లంగిని పండించడం సాధ్యమవుతుందని ప్రముఖ రసాయనిక విజ్ఞాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ మిఖెయిల్ షెమ్యుఖిన్ "టాస్" ప్రతినిధికి తెలియజేశాడు. బ్రహ్మాండమైన పెరుగుదలకు తోడ్పడగల ఒక విధమైన పుట్టగొడుగులను మట్టిలో కలపడంవల్ల యిది సాధ్యం కాగలుగుతుంది.

ఈ రకపు పుట్టగొడుగుల పొడిని ఐదు గ్రాములను ఒక హెక్టర్ భూమిలో చల్లినట్లయితే బ్రహ్మాండమైన పరిమాణంలో కూరగాయలు పండుతాయి. అంతేగాక పెరగటానికి కొన్ని నెలల కాలపరిమితి అవసరమయ్యే కూరగాయలు దీని మూలంగా కొద్దివారాలలోపల తయారైపోతాయి.

అల్జీరియాలో ఒక్క వారములో 691మంది హతం

128మందికి ఖైదు

అల్జీర్స్, జూన్ 10

ఈవారంలో జూన్ 8వ తేదీవరకు మొత్తం 691 మంది అల్జీరియా జాతీయులు నిహతులయ్యారు. 128 [illegible] ఖైదీలుగా పట్టుకున్నారు [illegible]డిక్కడ అధికారికంగా ప్రకటించింది ఇదేకాలంలో 5 మెషిన్ పిస్టళ్ళు, 17 మెషిన్ పిస్టళ్ళు [illegible]ంగ్ రైఫిళ్ళు, 80 ఆటోమేటిక్ పిస్టళ్ళు స్వాధీన పరచుకొన్నారు.

బీరుట్‌లో ప్రేలుళ్లు

బీరుట్, జూన్ 10

నిన్న బీరుట్ నగర మధ్యప్రదేశములో ఒక వాన్‌లోగల డైనమైటు పేలిన కారణంగా పలువురు గాయపడ్డారు. ఇదొక్కటేగాక నిన్న బీరుటులో చాలా ప్రేలుళ్ళు సంభవించాయి. గత కొన్నాళ్ళుగా ప్రశాంతత ఆవరించిన తరువాత తెరువబడినదుకాణాలన్నీ నిన్నటి ప్రేలుళ్ళతో తిరిగి మూసివేయబడ్డాయి.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఒక విమానం ఉత్తర లెబనాన్‌మీద ఎగురుతున్నప్పుడు లెబనాన్ పైటర్లు వెన్నంటాయి కానీవిమానం సిరియాభూభాగంమీదికి తప్పించుకొని పోయింది. ఈఅంశంమీద లెబనాన్ ప్రభుత్వము తెయిరోకు ఆక్షేపణ పంపనున్నది

లెబనాన్ ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై ఫిర్యాదుచేసింది. ఈఫిర్యాదునుభద్రతా మండలి చర్చిస్తుంది. ఈచర్చలో పాల్గొనేందుకు బయలుదేరేముందు లెబనాన్ విదేశాంగ కార్యదర్శినిన్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల రాయబారులను కలిసి మాట్లాడాడు.

—

ఆటోమాటిక్ టెలిగ్రాఫ్ ప్రసారయంత్రం

వాషింగ్టన్, జూన్ 10

టెలిగ్రాములను తనంతటతానే తీసుకొని, అవి పోవలసిన స్థలాలకు ప్రసారంచేసే రాబర్ట్ ఫాసిమిల్ టెలిగ్రాఫ్ ట్రాన్స్‌మిటర్‌ను మొట్టమొదటగా వెస్టర్న్ యూనియన్ బహిరంగంగా ప్రదర్శించింది.

కంటిన్యువస్ ఆటోమాటిక్ విధానం మూలంగా వార్తలను పంపేఫాసిమిల్ యంత్రాలలో అదే మొట్టమొదటిది. సమాచారాలను అందుకొనే చోట్ల ఒక రిసీవర్లు వాటిని తీసుకొని ఆటోమాటిక్‌గా ఆగిపోతుంది. సమాచారం తీసుకొనేందుకూ, తిరిగి పంపేటందుకు ఆపరేటర్ సహాయంలేకుండా ఆపనిఅంతాజరిగిపోతుంది. మామూలు యంత్రాలలో గుండ్రటి డ్రిమ్ముల చుట్టూ ఆ సమాచారం (చేపు) చుట్టుకోవలసిరావుగానే ఉంటుంది. కనుక దానిని ఫ్లాట్-బెడ్ ట్రాన్స్‌మిటర్ అన్నారు.

సరూర్ నగర్ వద్ద ప్రయోగిక డయరీ ఫారం

హైదరాబాద్, జూన్ 9

రాష్ట్ర ప్రభుత్వ పశుసంపత్తి, మత్స్యశాఖల ఆధ్వర్యాన సరూర్ నగర్ లో ఒక సమీకృత డయరీఫారం నిర్వహించ బడుతుంది. ఇది ప్రయోగ స్థాయిపై నడుస్తుంది.

ఈ డయరీ ఫారం స్కీము ప్రకారం మంచి ఆరోగ్య పరిస్థితుల్లో ఉన్న గేదెల్ని యీ ఫారంలోకిచేర్చి వాటి పోషణ, నిర్వహణలపట్ల శ్రద్ధ తీసుకుంటారు. ఆ పశువులను మేపడానికి అయ్యే ఖర్చు ఆపశువుల యజమానులనుండి వసూలు చేస్తారు. తర్వాత ఆ పశువులు ఇచ్చే పాలను అమ్మడం ద్వారా వచ్చే డబ్బును యజమానులకు ఇస్తారు. మొట్టమొదట యీ ఫారంలో వంద గేదెల్ని మాత్రమే చేర్చుకుంటారు. పాలు ఇండ్లకు సరఫరా చేయిస్తారు.

యజమాని ఖర్చు భరించేట్లయితే పట్టుపోయిన గొడ్లను కూడా యీ ఫారంలో ఉంచి మేపుతారు

(ఎ.ఎన్.ఎస్.)

అణుప్రయోగాలపట్ల నిరసనగా నిరాహార దీక్ష

రాజమండ్రి, జూన్ 10

అగ్రిరాజ్యాల అణుప్రయోగాలకు నిరసనగా రాజమండ్రి కాంగ్రెసు వాది శ్రీ పి. సూర్యప్రకాశరావు నిన్న నిరాహారదీక్షను ప్రారంభించారు.

ఉద్యోగులు తమ అర్జీల ప్రతులు మంత్రులకు పంపవచ్చు

హైదరాబాద్, జూన్ 10

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నియమావళిలో "ఏ" అనుబంధంలోని 9 వ ఉప నిబంధన ప్రకారం ప్రభుత్వానికి తమ అధికార్లద్వారా ఏదైన విజ్ఞప్తి పంపదలచిన ఉద్యోగులు సరదు విజ్ఞప్తి అడ్వాన్సు కాపీలను మంత్రులకుపంపి వారిని బాధపెట్టటం మంచిదికాదన్న నియమాన్ని ప్రభుత్వం పునః పరిశీలన చేసి ఉద్యోగులు తమ అధికార్లద్వారా ప్రభుత్వానికి సమర్పించుకొన్న విజ్ఞప్తి కాపీలను మంత్రికి పంపినట్లయితే అటువంటి సందర్భాలలో అర్జీదారు లోగడనే చట్ట రీత్యా నియమావళి రీత్యా తీసుకోవలసినచర్యలన్నీపూర్తిచేసివున్నట్లయితే ఇందులో అభ్యంతరకరమైనదేదీ లేదని నిశ్చయించింది. ఆ విధంగా ఉద్యోగుల ప్రవర్తన నియమావళి సవరించబడింది.

ఆఫ్ఘనిస్థాను పాకిస్థానుల మధ్య కొత్త రైల్వే

ఉభయ ప్రభుత్వాల ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 10

ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లమధ్య నేరుగా సరుకుల రవాణాకు వీలుగా ఒక ప్రత్యేక రైలుమార్గం వేయాలని నిర్ణయింపబడి ఉభయ ప్రభుత్వాలూ ఒప్పందంమీద సంతకాలుంచాయి.

ఈ క్రొత్త రైలుమార్గం ఆఫ్గన్ ప్రభుత్వ ఆస్తిగా పరిగణింపబడుతుంది. దీన్ని ఆఫ్గన్ ఉద్యోగులే నిర్వహిస్తారు. చమన్, పెషావర్, వఘాలవద్ద గోదాములు నిర్మింపబడుతాయి పాకిస్థాన్ నుండి చేరవేయబడే సరుకులకు పాకిస్థాన్ కస్టమ్స్ పరిశోధనలు గానీ, పన్నులుగానీ ఉండవు.

—...

జులై మొదటివారంలో రాష్ట్రాధికారభాషా మహాసభ

హైదరాబాద్, జూన్ 10

హైదరాబాద్‌లో జులై మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారభాషా మహాసభ జరుగుతుంది. ఇంగ్లీషునే అధికారభాషగా ఉంచాలన్న శ్రీమాన్ సి. రాజగోపాలాచారి అభిప్రాయాలను యీ మహాసభవారు బలపరుస్తున్నారు.

మేజర్ జనరల్ కరియప్ప యీ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు. డా॥ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించగలరు సి రాజగోపాలాచారి, సి.పి. రామస్వామి, సర్ మిర్జా ఇస్మాయిల్, మాస్టర్ తారాసింగ్, కె కె నిస్సా మున్నగువారు సభకు హాజరవుతారని తెలుస్తున్నది.

త్వరలో ఆహ్వానసంఘం ఏర్పడగలదు.

(ఎ.ఎన్.ఎస్.)

పోర్చుగీసు అధ్యక్షుని ఎన్నిక వివరాలు

గెలిచిన టోమస్‌కు 621 వేల ఓట్లు, ఓడిన డెల్లాడోకు 200 వేల ఓట్లు

లిస్బన్, జూన్ 10

పోర్చుగల్ అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలలో ప్రభుత్వ అభ్యర్థి అడ్మిరల్ అమెరికో టోమస్‌కు 62,153 ఓట్లు, ఆయనతో పోటీచేసిన జనరల్ డెల్లాడోకు 200,857 ఓట్లు వచ్చినవని పోర్చుగీసు అంతర్గత వ్యవహారాల మంత్రాంగం ప్రకటించినది.

ఉస్మా[illegible] పరీక్ష[illegible]

హైదరాబాది, జూన్ [illegible]

గత ఏప్రిల్ లోజరిగిన ఉస్మా[illegible] విశ్వవిద్యాలయపు ఎల్.ఎల్.బి. ప్రివియస్-ఫైనల్ పరీక్షా ఫలితాలు[illegible] దిగువ ఇస్తున్నాం:

ఎల్.ఎల్.బి. ప్రివియస్

2 6 7 9 11 14 15 16 18
22 30 32 35 36 38 39 41
43 45 46 49 51 52 53 54
58 59 61 62 63 66 57 68
69 77 78 79 80 86 87 88
90 91 92 93 94 95 96 100
1 3 4 5 6 7 8 10 11 14 15
19 24 25 28 30 32 34 37
38 41 42 43 44 45 50 51
62 63 64 66 70 71 79 81
83 88 90 92 93 96 209
12 17 18 19 20 29 30 32
36 39 41 44 45 49 51 52
55 58 60 61 62 69 75 78
80 84 86 92 94 95 96 99
300 2 3 4 5 13 19 22 25
30 35 39 51 52 61 65 71
77 78 84 88 89 93 96 97
99 401 5 7 12 18 19 20
23 29 31 33 35 42 46 54
55 58 61 65 70 76 79 86
93 95 96 97 99 504 13 20
26 27 37 41 42 45 49 56
57 58 60 63 67 68 69 77
91 93 600 1 12 18 26 36
54 58 59 62 67 69 82 85
95 705 9 27 46 49 51 55
57 58 68 71 76 78 79 81
83 90 91 98 801 3 6 7 11
13 15 17 19 22 25 27 31
32 34 36 42 46 57 60 61
62 64 66 85 86 90 91 92
93 99 900 2 7 12 16 19
25 27 32 35 37 45 46 48

[illegible] 82 84 88 97
1001 2 3 6 10 11 13 17
18.

ఎల్.ఎల్.బి. [illegible]

ద్వితీయశ్రేణి: [illegible] 52 53
54 57 58 59 61 65 64 65
67 68 70 71 74 76 77
79 80 81 82 83 84 86 87
89 92 94 95 96 97 98 99
1102 6 9 11 16 17 18 20
22 26 28 30 31 32 34 36
37 38 41 44 51 55 57 58
59 61 65 67 70 71 73 75
76 77 80 82 84 85 89 90
96 97 1200 4 5 6 7 14 20
21 24 26 30 32 33 34 36
37 40 43 46 48 49 50 53
54 56 57 58 59 60 61 64
65 68 71 74 76 81 82 84
86 87 88 89 91 95 96
1300 4 6 16 18 20 21 23
29 31 32 33 36 37 38 40
45 46 47 48 49 51 54 56
62 68 70 71 72 78 85 95
1406 7 8 12 21 24 26 33
37 38 43 45 47 52 58 59
60 61 63 69 70 74 76 80
81 89 90 92.

ప్లానింగ్ అభివృద్ధి శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజు జూన్ 11 వ తేదీ సాయింత్రం కారులో బయలుదేరి రామాయంపేట వెళ్లారు. ఆదేరోజు రాత్రి వారు హైదరాబాదు వస్తారు. తిరిగి ఆయన జూన్ 18 వ తేదీ శ్రీశైలం లో ఉంటారు. సెంట్రల్ రాష్ట్రాల పర్యటనకై వెళ్ళి 61 వ తేదీ ఉదయం వస్తారు.

టెండరు నోటీసు

దిగువ సుదాహరించిన పరుకులు, నిబంధనల ప్రకారము సర్కార్ నగర్ వద్ద మా ఫ్యాక్టరీలో జనరల్ స్టోర్స్ మరియు కంటుచేలకు ప్రదేశములో దిగువ పనులు నిర్వహించుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి:-

1. సెంట్రల్ రైల్వే వేగనుమీద వంటచెరకు దించుట, [illegible] టన్ను
2. ఎక్కువదూరం కర్రను సైజుకుకోయుటకు చార్జి, [illegible]
3. [illegible] డిపోలో ప్రదేశములోనుండి వంట చెరకు [illegible] తేబడినట్టి కర్రను సైజుగా [illegible] పోవుట. [illegible] టన్ను
4. ఫారెస్టుచెరకు ప్రదేశములో కర్ర పనులకొట్టుట సైజుప్రకారము కుప్పవేయుట. [illegible] టన్ను
5. కిలిన్ ప్రదేశమునుండి వంటచెరకు ప్రదేశమునకు వంటచెరకును మోసుకొనివచ్చి సైజువారిగా కుప్పవేయుట. [illegible] టన్ను
6. సెంట్రల్ రైల్వే వాగనుల నుండి స్టేషనులోకు దించుట మరియు రైల్వే ప్రదేశమున 400 అడుగుల లోపు కుప్పపోయుట.
7. 400 అడుగుల పైన ప్రతి 100 అడుగులు ఎక్కువ తీసుకొనిపోవుటకు.
8. భారీలు లేక వాగనుల నుండి పురికొగోనెసంచుల బేళ్లు దించుట.
9. ప్లాట్ ఫారము నుండి గోదాములో ప్రదేశమునకు మోయుట.
10. ఆస్ బెస్టాస్ షీట్లను దించుట.
11. ఆస్ బెస్టాస్, రిడ్జెస్ & గట్టర్లు మొ
12. సెంట్రల్ రైల్వే వాగనుల నుండి వస్తువులు లేక హార్డువేర్ వస్తువుల ది.
13. గానుగపిండి చెక్క పాతగోనెసంచులు భాగు.
14. మాన్యూర్ ప్లాట్ ఫారమ్ నుండి లైట్ రైల్వేలోగి లకు ఆయిల్ కేక్ సంచులు నింపుట. [illegible] 101
15. వదులుగాఉన్న ఆయిల్ కేక్ సంచుల తిరిగి నింపుట మరియు కుట్టుట. [illegible]
16. మాన్యూర్ గోదాముమీద ఆయిల్ కేక్ సంచులు మోసికొనివచ్చి లైట్ రైల్వే బోగీలలో నింపుట. 100
17. సెంట్రల్ రైల్వే వాగనుల నుండి ఆయిల్ కేక్ సంచుల దింపుట. } 100 సంచులు
18. సెంట్రల్ రైల్వే వాగనులనుండి ఆయిల్ కేక్ దింపి మాన్యూర్ గోదాము లేక ప్లాట్ ఫారముపై కుప్పవేయుట. } 100 సంచులు

(ఎ) వాగనులు చేతితో నెట్టవలసియున్న కంట్రాక్టర్లు మొదల కంట్రాక్టర్లు చేయించవలసియుండును.

